కార్మిక హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

అలంపూర్, వుదయం

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలతో పాటు ఫెడరేషన్లు పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగా శనివారం ఐజ మండలంలో సమ్మె బుక్ లెట్స్ విడుదల చేయడం జరిగింది. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి వి.వి నరసింహ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాల పాటు ఉద్యమాలు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీనివల్ల కార్మిక వర్గం సమ్మె చేసే హక్కు సంఘం, కనీస వేతనం, బేరసారాల హక్కులు కోల్పోతారని దేనితోపాటు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా దాని స్థానంలో విబి జీరాంజీ పథకంగా మార్చారని, దీనివల్ల ఉపాధి కూలీలు యధావిధిగా వలస కూలీలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. అలాగే దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని విత్తన చట్టము, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా ప్రైవేట్ కంపెనీలు బ్లాక్ మార్కెట్ వ్యవస్థకు రైతంగాన్ని బలి చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసి 100% వాటాలను దేశ ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నారని, ఇంకోపక్క విపరీతంగా ధరలు పెంచి ప్రజల పైన భారాల మోపుతున్నారని, నిరుద్యోగ సమస్య తారస్థాయికి చేరిందని, విద్యా వైద్యం ప్రైవేటు వ్యక్తుల చేతికి వెళ్లిందని, దీనివల్ల రాబోయే కాలంలో ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు చాలా ఇబ్బందుల గురైయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ పాల్గొని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఈ దుర్మార్గమైన విధానాలను తిప్పి కొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈశ్వరు, మండల నాయకులు సవారి, వీరేష్, మల్లకల్లు, భీమన్న, నాగరాజు, వీరేషు, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ ఆఫీసర్ అరుదైన ఘనత

రంగారెడ్డి, వుదయం

తెలంగాణ పోలీస్ విభాగానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మణికుమార్ అరుదైన సాహస ఘనతను సాధించారు. మహారాష్ట్ర రాష్ట్రం థానే జిల్లాలోని వసింద్ సమీపంలో ఉన్న వజీర్ పిన్నాకిల్ రాక్‌ను ఆయన విజయవంతంగా తొలిసారిగా అధిరోహించారు. వజీర్ పిన్నాకిల్ రాక్, సహ్యాద్రి పర్వత శ్రేణిలో మహులి కోటకు దక్షిణ వైపున, వాండ్రే (నాడికేశ్వర్) గ్రామ పరిధిలో ఉంది. ఈ పర్వత శిఖరం సముద్ర మట్టానికి సుమారు 716 మీటర్లు (2,350 అడుగులు) ఎత్తులో ఉండగా, ఇందులోని సాంకేతిక రాక్ క్లైంబింగ్ భాగం సుమారు 75 మీటర్లు (250 అడుగులు) ఎత్తులో ఉంది.అత్యంత కఠినమైన రాక్ క్లైంబింగ్ సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రొఫెషనల్ నైపుణ్యంతో మణికుమార్ ఈ శిఖరాన్ని అధిరోహించడం పోలీస్ విభాగానికి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం ఆయన మెదక్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సహచరులు, ఉన్నతాధికారులు మణికుమార్‌ను అభినందిస్తూ, ఆయన సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నారాయణపేట టౌన్, వుదయం

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.శనివారం రోడ్డు భద్రత మాసో త్సవాలు–2026 సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రం లో రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్య లక్ష్యంగా నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాల ను రోడ్డు రవాణా శాఖ అధికారులు, జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా నెల రోజుల పాటు వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీని మద్యం వద్దు ప్రాణం ముఖ్యం, హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు భద్రత, సీట్ బెల్టు కట్టుకోండి సురక్షితంగా గమ్యానికి చేరుకోండి, అధిక వేగం ప్రమాదానికి ఆహ్వానం వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైత న్యం కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రత పై చైతన్యం పెంచడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దే శ్యమని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ ముఖ్యం గా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అధికవేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి కారణాలు ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అవి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం తో వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల పాటింపు ద్వారా అనేక ప్రాణాలను కాపాడవ చ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, తమ ఇంట్లో తల్లి దండ్రులకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు, ఇరుగు పొరుగు వారికి, రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని వాళ్లకు అవగాహన కలిగేలా ఇంట్లో చెప్పాలని సూచించారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులు ప్రజలు వాహనదారులు అధికారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం చేశారు.ఈ కార్యక్రమంలోడి టి ఓ మెగా గాంధీ, ఆర్టీసీ డి ఎం. లావణ్య, సీఐ శివశంకర్, ఎం వి ఐ బోధిశ్రీ ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటరమణ, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, ఏ ఎం వి ఐ లు సాయి తేజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత – జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఫిర్యాదుదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి నెలలో ఇప్పటివరకు మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ , వారు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేస్తూ, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ప్రజల కోసం జిల్లా ఎస్పీ తో పాటుగా జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని మరియు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి మంగళవారం మరియు గురువారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా క్లిష్టమైన, ప్రతికూల ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎస్పీ సూచించారు.అనంతరం పోలీస్ అధికారులకు కీలక సూచనలు చేస్తూ.. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఫిర్యాదుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీతెలిపారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పారదర్శకమైన సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌కు ఘన సన్మానం

సంగారెడ్డి, వుదయం

జడ్పీహెచ్ఎస్ ఎల్గోయి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ పదవీ విరమణ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు నేతృత్వంలో నాగేశ్వర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సలహాదారు మరేల్లి అడివప్ప, అందోల్ తాలూకా అధ్యక్షులు అశోక్, సదాశివపేట తాలూకా అధ్యక్షులు నగేష్ పాటిల్, జిల్లా నాయకులు బస్వరాజ్, సూర్యోదయ డెవలపర్ మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.విద్యారంగానికి నాగేశ్వర్ అందించిన సేవలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు.

అయిజ మున్సిపాలిటీ ఎలక్షన్ల ప్రచారంలో కారు జోరు

అలంపూర్, వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ ఎలక్షన్ల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు. మున్సిపాలిటీ ఎలక్షన్ల సన్నాహాల్లో పార్టీ కార్యకర్తలు వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అలంపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు విజయుడు సూచన మేరకు 13వ వార్డు కౌన్సిలర్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సి.యం. సురేష్ ఆధ్వర్యంలోశనివారం 7వ, 9వ వార్డులలో ఇంటింటికి, గడపగడపకు తిరిగి కారు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. అయిజ మున్సిపాలిటీ ప్రాంతాల్లో పార్టీ నాయకులు ప్రజల మద్దతు కోరుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేటికి నెరవేర్చలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువపల్లయ్య, నరేష్, అశ్వ మారెప్ప, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి వెండి కిరీటము బహూకరించిన భాను మహేశ్వర్ రెడ్డి

గద్వాల, వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులో వెలసిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి దేవ స్థాన ంకు శనివారం మెట్టుపల్లె అన్నపూర్ణాదేవి, శివ రామిరెడ్డి వారి కుమారుడు భాను మహేశ్వర్ రెడ్డి సుమారు 1కేజి బరువు గల మిశ్రమ వెండి కిరీటము శ్రీ జమ్ములమ్మ అమ్మవారికి సమర్పించారని అలయ కార్యనిర్వహణాధికారి ఆర్. పురెందర్ కుమార్ తెలిపారు.

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న స్వామీజీ

గద్వాల, వుదయం

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర సాధు సంతు సంఘం అధ్యక్షులు శంకర స్వామి (వికారాబాద్) శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు అర్చకులుఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామీజీకి దేవాలయ విశిష్టత గురించి ఆలయ చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా స్వామీజీని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరిచిట్టెమ్మ గోపాల్, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు, బాబురావు, పలువురు ప్రముఖు లు, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డని ఆదరించండి..

నారాయణపేట టౌన్, వుదయం

అభివృద్ధి చేసి చూపిస్తా11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ భాగ్యవతి

ఆడబిడ్డని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ భాగ్యవతి ఓటర్లను కోరారు. పట్టణం లోని 11వ వార్డు తెలంగాణ జాగృతి ఏ ఐ ఎఫ్ బి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా డా. భాగ్యవతి నీ గెలిపించి అభివృద్ధికి కృషి చేయాలని ఆమె వార్డు ప్రజలను శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కోరారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకంటే ముందు పోల్కమ్మ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడ నుండి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ వార్డు ప్రజల ఆశీర్వాదంతో పాటు వారి అండదండలతో వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను అని ఆమె ఇంటింటి ప్రచారంలో చెప్పారు.తాను గెలుపొందితే వార్డులో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను కచ్చితంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన తనకు ప్రజాసేవ చేయడమే లక్ష్యమని, అవకాశం ఇస్తే వార్డు సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమె భర్త మల్లేష్ తో పాటు రాజు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునిసిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ ఆన్లైన్ ఓరియంటేషన్ సమావేశం

జిల్లాలో మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే పోలీసు యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, స్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆన్లైన్ లో నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి అధికారి ఎన్నికల నియమావళిని (Model Code of Conduct) తు.చ. తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రతి పోలింగ్ బూత్‌కు సంబంధించి అత్యంత సున్నితమైన, ప్రాంతాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఉన్న భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర మరియు ఓటర్ల వివరాలను సేకరించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లు, సస్పెక్ట్స్ పై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైతే వెంటనే బైండోవర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే, ఎన్నికల ప్రభావితం చేసే అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ మరియు ఉచితాల పంపిణీని అరికట్టాలని, లైసెన్స్డ్ ఆయుధాలను తక్షణమే డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ ఆయుధాల విక్రయాలు లేదా వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీ స్ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి భరో సా కల్పించాలని ఎస్పీ కోరారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ గారు, జిల్లా లోని డిఎస్పి లు, సిఐ లు,ఆర్ఐ లు ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

ఒక్కసారి అవకాశం ఇవ్వడం అభివృద్ధి చేసి చూపిస్తాం

అలంపూర్, వుదయం

8 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఠాగూర్ తిమ్మప్ప

అలంపూర్ నియోజక వర్గంఐజ మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు భరత్ నగర్, తెలంగాణ చౌరస్తా, న్యూ బస్టాండ్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఠాగూర్ తిమ్మప్ప జోరుగా ప్రచారం చేశారు. చదువుకున్న వ్యక్తిగా నన్ను గెలిపిస్తే కాలనీలో సీసీ రోడ్ల వ్యవస్థను, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున కచ్చితంగా అభివృద్ధి చేయిస్తామని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘు గౌడ్, ఠాగూర్ కృష్ణ, రమేష్, కృష్ణ సాయి, తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన మల్దకల్

గద్వాల, వుదయం

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామి దివ్య క్షేత్రంలో శివ స్వాములు శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామీజీ హాజరయ్యారు. ముందుగా శ్రీ తిమ్మప్ప స్వామిని ఈశ్వర ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎస్ ఎల్ వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శివ స్వాముల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ నియమ నిష్టలతో మండలం రోజులు దీక్ష స్వీకరించిన శివ స్వాముల పూజలతో గ్రామాలు దేవాలయాలు భక్తిని చాటుకున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని రూపుమాభి దైవచింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం శివ స్వాముల బిక్ష కార్యక్రమాన్ని యువ నాయకులు అనిల్ పట్వారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల శివ స్వాములతో పాటు హిందూ బంధువులు, సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి..

యాంకర్: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, వారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తోడ్పాటు నందించాలనే గొప్ప లక్ష్యం తో భారత దేశం లో ఎక్కడ లేని విధంగా,సీఎం రేవంత్ రెడ్డి "సీఎం కప్"పేరిట మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తున్నట్టు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి తెలియ జేశారు. బొంరాస్ పేట మండల కేంద్రం లోని, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట మైదానం లో ఎంపిడిఓ వెంకన్న గౌడ్ అధ్యక్షతన, ఎంఈఓ N హరిలాల్ ఆద్వర్యం లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ పాఠశాల క్రీడా కారుల నుద్దేశించి చైర్మన్ ప్రసంగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా క్రీడా కారులు పాల్గొనే ఒలింపిక్ క్రీడల్లో భారత దేశం క్రీడా స్ఫూర్తి ప్రదర్శించక పథకాల సాధన లో అతి చిన్న దేశాలైన అమెరికా, ఆస్ట్రేలియా దేశాల కంటే వెనకబడిందని ఆయన తెలిపారు.అందుకే ఒలంపిక్ క్రీడల్లో భారత దేశానికి అందులో తెలంగాణ కు ప్రత్యేక గుర్తింపు తేవాలని రాష్ట్ర సీఎం భావించి , గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపందించడానికి "సీఎం కప్" క్రీడలకు శ్రీకారం చుట్టారని చైర్మన్ తెలిపారు. అనంతరం సీఎం కప్ క్రీడలను, మెట్లకుంట PACS మాజీ చైర్మన్ జయకృష్ణ, స్థానిక సర్పంచ్ కోవూరు వీరేశం తో కల్సి ఆయన ప్రారంభించారు. ఒకరోజు నిర్వహించిన ఈ సీఎం కప్ క్రీడల్లో అండర్ – 14, అండర్ –18 విద్యార్థులు, యువకులు పాల్గొనగా,బొంరాస్ పేట్, భురహన్ పూర్, చౌదర్ పల్లి, రేగడి మైల్వార్ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బాకారం చంద్రశేఖర్, గుంజ వెంకటయ్య, ఫిజికల్ డైరెక్టర్లు గోపాల్, సంతోష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, శ్రీకాంత్, వెంకట్, అనూష, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలలో ఈర్ల రాజు ముదిరాజ్

సంగారెడ్డి జిల్లా, వుదయం

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ మండలం పటేల్‌గూడా బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీలో ఉన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీ సొసైటీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఈ ప్రాంత ప్రజలందరిపై శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తలారి అశోక్ ముదిరాజ్, మల్లికార్జున్, అలాగే బీజేపీ నాయకులు తిరుపతి రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నప్రసాదంతో భక్తిమయ వాతావరణంలో ముగిశాయి.

దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ జన్మదిన వేడుకలు

వట్టిపల్లి, వుదయం

మండల కేంద్రమైన వట్టిపల్లిలో నేడు గద్దర్ 78వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఈరోజు వట్టిపల్లి మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకుడు దాసయ్య మాట్లాడుతూ గద్దర్ తెలంగాణ రావడానికి తన వంతుగా పాట రూపంలో ప్రజలను చైతన్య పరచడానికి తన వంతు కృషి చేశారు ఎందుకు గాను మనం ఎల్లవేళలా తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం గద్దర్ను స్మరించుకోవలసి ఉంటుంది ఎందుకు అనగా తన పాట రూపంలో ఉద్యమ సమయంలో ఊరూరు తిరిగి ప్రజలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించాడు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రవీందర్ జనార్దన్ అనిల్ ప్రభు మధు సుబుద్ధి సుఖేందర్

ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు

సంగారెడ్డి, వుదయం

జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది.ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సు ల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు.ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది.ఈ విజిట్ ద్వారాఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది. చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది.జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు.

ఈత చెట్లు దగ్ధం..

ఆర్మూర్, వుదయం:

ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో తిమ్మాపూర్ వైపు వెళ్లే మార్గంలో వరద కెనాల్ ను అనుకోని ఉన్న ఈత చెట్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కల్లు గీస్తూ వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆ ప్రాంతంలో శనివారం ఉదయం కల్లు తీసుకొని గీత కార్మికులు ఇంటికి వెళ్ళారు.సాయంత్రం ఈత చెట్ల కల్లు గీసేందుకు వెళ్లగా సుమారు 20 కి పైగా ఈత చెట్లు దగ్ధం కావడం జరిగింది.ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా..? గుర్తు తెలియని దుండగులు కుట్ర పన్నారా..? అనేది విచారణ చేపట్టాలని గీత కార్మికులు కోరుతున్నారు

నర్సరీ లో మేలు రకమైన మొక్కలు పెట్టాలి

అసిపాబాద్, వుదయం

కోమురంబీం అసిపాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి గ్రామపంచాయతీలో నర్సరీ పనులను సర్పంచ్ కొడప శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు పనికి వచ్చే మొక్కలను నరసరిలో పెట్టాలని సిబ్బందితో తెలిపారు. ప్రతిరోజు నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కలు ఎండిపోకుండ నీడను ఏర్పాటు చేసి, ప్రతిరోజు రెండు పూటలా నీరు అందించే చూడాలన్నారు. గ్రామస్తులకు అవసరమయ్యే పువ్వులు పండ్ల చెట్లతో పాటు కలప ఇతర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాణవాయువు ఆక్సిజన్ అందించే మొక్కలను నర్సరీలో ఏర్పాటు చేయవలసిందిగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఎస్బిఐ మినీ మేడారం జాతరలో ఉచిత మంచినీటి సరఫరా

భూపాలపల్లి, వుదయం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్ళపల్లి ముల్కలపల్లి గ్రామాల పరిధిలో వైభవంగా జరిగే శ్రీ సమ్మక్క సార లమ్మను ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ బి.నవీన్ ,ఫీల్డ్ ఆఫీసర్ బి రాజశేఖర్ శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకోని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీ ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఎవరి సహకారం లేకుండా గత 15 సంవత్సరాలుగా నుండి ఉచిత తాగునీరు అందిస్తున్నామని తెలియజేశారు. ఇట్టి సౌకర్యాన్ని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను దర్శించుకునే ఎంతోమంది భక్తులకు దాహం తీర్చడం మాకు శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు కలిగించినటువంటి భాగ్యం అని అన్నారు. బ్యాంకు మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు వారు చేసిన ఉచిత మంచినీటి సరఫరా కార్యక్రమం ఎంతో గొప్పదని జాతర కమిటీ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి ఉపాధ్యక్షులు మల్సాని నరసింగరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

ఎన్నికల పరిశీలకు రాలు క్యాత్యాయని

మహబూబ్ నగర్, వుదయం

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి సూచించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఏనుగొండ లో మున్సిపల్ డివిజన్ కార్యాలయం, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో గల దయానంద విద్యా మందిరం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల లొకేషన్ ను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,మైక్రో ఆబ్జర్వర్ లను నియామకం చేసి పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రం లొకేషన్ లో పోలీస్ అధికారులు శాంతి భద్రతల సమస్య లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పుడమి తల్లికి హారం వృక్ష సంపద

సంగారెడ్డి, వుదయం

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మదర్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు.వృక్ష సంపద పుడమి తల్లి రక్షణ వంటిదని, వృక్షాలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిని వృక్షాలు మానవ జీవన విధానంలో ఒక భాగమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి వృక్షాలను కాపాడుతామని జీవరాశి మొనగాడు లో భాగస్వాముల మోగుతామని వాతావరణ కాలుష్యాన్ని తొలగించడానికి తమ వంతు కృషి చేస్తామని వృక్షా జంతువు జీవజాల మనుగడను కాపాడుతామని పుడమి తల్లి అభివృద్ధిలో భాగస్వాముల మవుతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.వృక్షాలు కూడమి తల్లికి హారము వంటివని ప్రకృతి పరిశుద్ధంగా ఉంటుందని ప్రకృతి అందాలు జంతు జీవరాశి కి ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ సోఫియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, కళాశాల వివిధ విభాగ దిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

35 ఏళ్ల నిర్విరామ సేవలకు ఘన వీడ్కోలు

గద్వాల, వుదయం

పోలీసు శాఖలో 35 సంవత్సరాల పాటు నిర్విరామంగా సేవలు అందించి శనివారం పదవీ విరమణ పొందుతున్న కండోజు మనోహర్ – ఏఎస్ఐ ను జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ 1990 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా సేవా ప్రయాణాన్ని ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, నిబద్ధతతో, క్రమశిక్షణతో పూర్తి చేయడం అత్యంత అభినందనీయమని కొనియాడారు. ఆయన సుదీర్ఘ సేవలను వనపర్తి, హన్వాడ, బల్మూర్, అలంపూర్, మహబూబ్ నగర్, బాలానగర్, కోస్గి, అడ్డకల్ పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఎక్కువ కాలం స్టేషన్ రైటర్ గా విధి నిర్వహణ చేయడం జరిగిందని, విధి నిర్వహణలో ఎప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. పదవి విరమణ సందర్భంగా పోలీస్ శాఖ తరఫున ఆయనకు ఘనంగా వీడ్కోలు తెలియజేస్తూ, భవిష్యత్ లో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. మనోహర్ గారి సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయమని , పదవీ విరమణ అనంతరం మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ఆరోగ్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రతి రోజూ యోగ, ధ్యానం (మెడిటేషన్) వంటి అలవాట్లను పాటిస్తూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు.పోలీసుశాఖలో సంపాదించిన అనుభవం, విలువలు జీవితాంతం దోహదపడతాయని పేర్కొంటూ, మనో హర్ కి మంచి ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల్ డీఎస్పీ. మొగిలయ్య, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. ప్రదీప్ కుమార్, కోదండాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి, మనోహర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలకు భవనం మంజూరు చేయాలని వినతి

ఆసిఫాబాద్, వుదయం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం పాత సోమిని గిరిజన పాఠశాలకు ప్రభుత్వ భవనం మంజూరు చేయాలని శనివారం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నైతం రాజు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెజ్జూరు మండలం మారుమూల గిరిజన గ్రామం పాత సో మినీ గిరిజన ప్రాథమిక పాఠశాలలో 20 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. పాఠశాల పాత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడంతో గత ఐదు సంవత్సరాలుగా చెట్టు కింద పాఠశాల కొనసాగించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు పక్కా భవనం మంజూరు చేసి గిరిజన విద్యార్థులకు సౌకర్యం కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగిందన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపేందుకే పౌర హక్కుల దినోత్సవం

జయశంకర్ భూపాలపల్లి, వుదయం:

అంటరానితనాన్ని రూపుమాపేందుకే ప్రభుత్వం పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలు చేపడుతుందని మహాదేవపూర్ తహశీల్దార్ రామారావు అన్నారు. శనివారం మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామపంచాయతీ ఆవరణలో అధికారుల ఆధ్వ ర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామారావు మాట్లాడుతూ అంటరాని తనాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రతినెల ఓ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏందంటే అంటరానితనాన్ని నిర్మూలించడానికి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతీ పౌరుడికి సమాజంలో సమాన హక్కులు రాజ్యాంగం కల్పించిందన్నారు. కుల మత వర్ణ భేదాలను నిర్మూలించాలన్నారు. చట్టాలు అందరికీ సమానం అనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపాలన అధికారి సురేష్, రాజశేఖర్, రాపల్లికోట సర్పంచ్ పాల్గొన్నారు.

గద్దర్ అన్న ఆశయాలే నిజమైన నివాళి – టీ జేఏసీ నేత జి పాపయ్య

వుదయం, సిద్దిపేట:

ప్రజాయుద్ధనౌక, విప్లవ గాయకుడు కామ్రేడ్ గద్దర్ అన్న 78వ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేటలో పలు దళిత–బహుజన ప్రజా సంఘాల నేతలు ఘనంగా నివాళులర్పించారు. సిద్దిపేట పట్టణంలోని పొన్నాల వైజంక్షన్ వద్ద గద్దర్ అన్న విగ్రహ ప్రతిపాదిత స్థలంలో ఏర్పాటు చేసిన గద్దర్ అన్న నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీ జేఏసీ నేత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి పాపయ్య మాట్లాడుతూ... సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి, ప్రజా పోరాటాలకు అండగా నిలవడమే గద్దర్ అన్నకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా గద్దర్ అన్న చివరి వరకు పోరాడారని గుర్తు చేశారు.విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అన్న స్మృతిగా మూడు ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేస్తామని ప్రకటించి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గద్దర్ అన్న పాటలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఆయన ఆశయాలను విస్మరించిందని ఆరోపించారు. వెంటనే స్మృతి వనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కో–చైర్మన్ ఆస లక్ష్మణ్ మాట్లాడుతూ సిద్దిపేటలో త్వరలోనే అన్ని దళిత, బహుజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల సహకారంతో గద్దర్ అన్న నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రశ్నించే, పోరాడే ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, మంజీరా రచయితల సంఘం నాయకులు సిద్దంకి యాదగిరి, బీసీ– ఎ స్సీ– ఎ స్టీ జేఏసీ నాయకులు బత్తుల చంద్రం, ధర్పల్లి శ్రీనివాసు, గ్యాదరి జగన్, మేరుగు మహేష్, పయ్యావుల రాములు, ఎద్దు యాదగిరి, కోరే ఎల్లయ్య, బోయ రాములు, చింతల కుమార్, యాద నరేందర్ కోత్వాల్, భూంపల్లి శ్రీహరి (కౌన్సిలర్), ఆకుల ప్రశాంత్, పోతుల మోహన్, పాతుకుల వెంకటేశం, శాతరాజు ఆంజనేయులు, కుంభాల ఎల్లారెడ్డి, డీబీఎఫ్ నేత మెట్ల శంకర్, పడిగె ప్రశాంత్, సంతోష్ గౌడ్, తరిగొప్పుల రామచంద్రం, ఆస బాబు, అక్బర్, దెబ్బేట ఆనంద్‌తో పాటు స్థానిక సర్పంచ్ అమ్ముల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుజన సాహితీవేత్త భీమసేన గద్దర్ అన్న పాటలను ఆలపిస్తూ కార్యక్రమానికి హాజరైన వారిలో పోరాట స్ఫూర్తిని నింపారు.

జన దేవతల వన ప్రవేశం

రామకృష్ణాపూర్, వుదయం

సింగరేణి ఆధ్వర్యంలో ఆర్.జి1ఏ జాతర లో మూడు రోజులు పూజలు అందుకున్న జన దేవతలు సమ్మక్క – సారాలమ్మ లు శనివారం జనం నుండి వన ప్రవేశం చేశారు. కోయ పూజారుల నేతృత్వం లో మందమర్రి ఏరియా జి.ఎం రాధ కృష్ణ, గద్దెలపై కోలువైన అమ్మవార్లకు చివరి పూజలు నిర్వహించగా కోయ పూజారులు సమ్మక్క సారాలమ్మ లని వన ప్రవేశం గావించారు. ఈ కార్యక్రమం లో పర్సనల్ డీ.జి.ఎం అశోక్, ఏరియా వర్క్ షాప్ డీ.జి.ఎం దూప్ సింగ్, సెక్యూరిటీ అధికారి రవి సీనియర్ పర్సనల్ అధికారులు సత్య నారాయణ, సందీప్, కమిటీ సభ్యులు ఏ.ఐ. టి. యూ. సి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఇప్పకాయల లింగయ్య, భీమానాతుల సుదర్శన్, సి. వి రమణ, ఎగ్గెటి రాజేశ్వర్ రావ్,సంపత్ లు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బంగారాన్ని అందజేసిన వేలేరు పోలీసులు

ధర్మసాగర్, వుదయం:

పోగొట్టుకున్న సుమారు 16 లక్షల రూపాయలు విలువగల 100 గ్రాముల బంగారు ఆభరణాలను తిరిగి బాధితులకు అందజేసిన వేలేరు పోలీసులు. వేలేరు మండలం కేంద్రానికి చెందిన గంజి రమేష్ బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి నిన్న మధ్యాహ్నం లింగంపల్లి సమ్మక్క సారలమ్మ జాతర కారులో బయలుదేరే క్రమంలో, మినరల్ వాటర్ ని ట్యాంక్ లో నింపుకునేందుకు, వాటర్ ట్యాంక్ ను తీసే క్రమంలో కారు డిక్కీలో ఉన్న బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగు కిందపడిపోవడం జరిగింది. ఇది గమనించకుండా కారులో జాతరకు వెళ్లిపోయిన బాధితుడు, తిరుగు ప్రయాణం లో తన కారు డిక్కీలో బ్యాగు కనిపించకపోయే సరికి, కంగారుపడి బాధితుడు ఇంటిలో కూడా వెతకగా ఇంటిలో కనిపించకపోయేసరికి, ఎక్కడో రోడ్డు మార్గ మధ్యలో పడిపోయినట్లుగా అనుమానించిన బాధితుడు వేలేరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, అప్రమత్తమైన పోలీసులు ఎస్సై సురేష్ కుమార్ ఆధ్వర్యంలో, స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి. సదర్ రోడ్డుపై పడిపోయిన బంగారు ఆభరణాల బ్యాగును అక్కడే ఉన్న ఓ వ్యాపారి తీసుకున్నట్లుగా గుర్తించిన పోలీసులు, అతని నుండి బంగారు ఆభరణాల బ్యాగ్ పోలీసులు స్వాధీనం చేసుకొని బాధిత దంపతులకు ఎస్.ఐ చేతుల మీదుగా బ్యాగ్ ను అందజేయడం జరిగింది.

కోట్ర లో గద్దర్ జయంతి వేడుకలు

వెల్దండ, వుదయం

మండల పరిధిలోని కోట్ర గ్రామంలో శనివారం తెలంగాణ ఉద్యమ నాయకులు గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ ఆలయం వద్ద గద్దర్ చిత్రపటం ఏర్పాటుచేసి పూలమాలలు వేసి బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలను ఉద్యమాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాజీ సందీప్, జంగయ్య, శ్రీను, కాశన్న చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఫోటో. గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు.

విద్యావంతురాలిగా వార్డులో నిలుస్తున్న..

ఆర్మూర్, వుదయం:

విద్యావంతురాలిగా, మహిళ మణుల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దియా అగర్వాల్ చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 21 వార్డులో కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు, వార్డు ఇంచార్జి విజయ అగర్వాల్ బిటి రోడ్లు, డ్రైనేజీలపై దృష్టి సారించి పనులను దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే వార్డుల్లో మరింత అభివృద్ధి జరగుతుందని ఆమె చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, రాజకీయంలోనూ సత్తా చాటుతామని తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్ – బంగారం స్వాధీనం

ఆర్మూర్, వుదయం:

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసిన నిందితున్ని చోరీ కేసులో అరెస్టు చేసి అతని వద్ద నుండి 6.9 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పట్టణంలోని హుస్నాబాద్, ఔట్ గల్లీలో ఇదే నెలలో 11వ తేదీన రాత్రివేళ ఐదు ఇండ్లలోకి చొరబడి పిప్రి గ్రామానికి చెందిన అలకుంట శ్రీనివాస్ దొంగతనం చేశాడు. నిందితుడిని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి 6.9 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసును ఛేదించిన కిరణ్ కుమార్, హరీష్, లక్ష్మీనారాయణ కానిస్టేబుల్ లను సీఐ సత్యనారాయణ అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఒక్క నెలలోనే మూడు కేసులు చేదించిన ఆర్మూర్ పోలీసులను పలువురు అభినందిస్తున్నారు.

ఇక్రా గ్రామర్ పాఠశాలలో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన

నారాయణపేట, వుదయం

జిల్లా కేంద్రంలోని ఇక్రా గ్రామర్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుఫియాన్, జోహెబ్, అలీమ్, మదిహా, షిఫా, ఖవాలా, సమీర్, అమీన్, ముస్తకీమ్, యుస్రా, హఫ్సా, అతీఫా, ఫయిదా, మున్నజా, ముజమ్మిల్, రిజ్వాన్, అయ్మెన్, హవేరియా, సారా, సాదియా, ఉమ్మె హాని, ఐబా సిద్రా సుఫియాన్, ఇమ్రాన్, రఖీబ్, ఐజా షరీఫా, మదిహా, జియాన్, ఫర్హాన్ అజీమ్, ఉమ్మె హాని, అనాబియా హసన్ తమ తమ ప్రదర్శనలను నిర్హించారు. వీరితోపాటు ఉపాధ్యాయులుఅబ్దుల్ షుకూర్ భాయ్, ప్రిన్సిపాల్ హసనుద్దీన్, ఉపాధ్యాయులు సోఫియా బాను, నిఖత్, సీమా, తఖీ, షబానా యాస్మిన్, షబ్నమ్, మున్నజా ముజ్జిహా, సుమయ్యా, ముస్కాన్ ఆఫ్రీన్, సనా, ఆయేషా ముబీన్ పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న రామ రాజేష్ ఖన్నా

ములుగు, వుదయం:

ములుగు జిల్లా లో తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క – సారలమ్మలను ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, భార్య రామ సాధన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... ములుగు జిల్లాలో మేడారం జాతర కుంబమేళను తలపించేలా ఉందని అన్నారు. ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగులకు 100% గ్రాఫ్ శాలరీ ఇవ్వడం జరిగింది. మొన్న జీవో రిలీజ్ చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా నేషనల్ హెల్త్ మిషన్ లో ఉద్యోగులు అందరికీ 100 పర్సెంట్ గ్రాస్ శాలరీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, సమ్మక్క సారలమ్మ తల్లులను కోరడం జరిగింది. జంపన్న వాగులో తల స్నానం చేసి రామ రాజేష్ ఖన్నా అమ్మవార్లకు బెల్లం , ఒడి బియ్యం, చీరలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. మేడారంలో సమ్మక్క – సారమ్మ మొక్కులుగా చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో బంధువులు పరికిపండ్ల రాజ్యలక్ష్మి , మామిడాల శ్యామ్ గాయత్రి, ప్రియాంక, హర్షవర్ధన్, రావ శ్రీ హర్ష, రామ ధనవర్షనీ మరియు తదితరులు పాల్గొన్నారు.

కరాబ్ అయిన చేతి పంపుకు మరమ్మతులు

◆ సర్పంచ్ ఎలగందుల రాజు

ఖానాపురం, జనవరి 31 (వుదయం):

మండలంలోని రాగంపేట గ్రామంలోని గత కొన్ని రోజులుగా మూలన పడ్డ చేతి పంపుకు వాడ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు బోరింగ్ మెకానిక్ ముడుసు రమేష్ తో మరమతులు చేహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వాంకుడోతు వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్ అందజేసిన సర్పంచ్ రమేష్

ఖానాపురం, జనవరి 31 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రానికి చెందిన బోడ లక్ష్మికి డిసీజ్డ్ పౌజ్ కన్వర్షన్ పెన్షన్ 2016 రూపాయలను అందజేసినట్లు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బోడ హట్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుని వృద్ధాప్య పెన్షన్ ను మృతుని భార్యకు పెన్షన్ (OAP) డిసీజ్డ్ పౌజ్ కన్వర్షన్లో భాగంగా అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సట్ల సుప్రజ, జూనియర్ అసిస్టెంట్ రాములు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, పోస్ట్ మాస్టర్ అఫ్రోజ్, గ్రామస్తులు నూనెల కుమారస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల మున్సిపల్ ఎన్నికల స్క్రూటినీ పూర్తి

◆ 190 నామినేషన్లు సక్రమం...

◆ బరిలో 190 మంది అభ్యర్థులు

కోరుట్ల జనవరి 31(వుదయం ప్రతినిధి):

కోరుట్ల మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన స్క్రూటినీ దశ ముగిసింది శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తయింది మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 190 నామినేషన్లు దాఖలుకాగా ఎన్నికల అధికారులు వాటిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించారు సాంకేతిక కారణాలతో పలు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి చివరికి 190 మంది అభ్యర్థులకు చెందిన 190 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు కొంతమంది అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ సెట్ల నామినేషన్లు దాఖలు చేయడంతో అభ్యర్థుల సంఖ్య నామినేషన్ల సంఖ్యలో స్వల్ప తేడాఉన్నట్లు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గామున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలనను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని అర్హులైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేశామని తెలిపారు ఎన్నికల తదుపరి దశలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని అన్నారు మొత్తంగా స్క్రూటినీ పూర్తవడంతో కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ స్పష్టతకు వచ్చింది రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఉపసంహరణలు వ్యూహాలపై చర్చ మొదలైంది

జంతు సంక్షేమ పక్షోత్సవం నిర్వహణ

జగిత్యాల జనవరి 31 (వుదయం ప్రతినిధి):

జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ పురాణిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ లు పాల్గొన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 14 నుండి జనవరి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవం ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ ఈ పక్షోత్సవం ప్రధాన లక్ష్యం జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడం జంతు సంక్షేమం ఆరోగ్యం సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు ఈ సందర్భంగా పశువులకు తగిన ఆహారం నీరు నివాసం కల్పించడం వ్యాధుల నివారణ టీకాల ప్రాధాన్యత జంతువులపై హింసను నివారించడం వంటి అంశాలపై మాట్లాడారు పక్షోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన చిత్రలేఖన పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి ప్రకాష్ వివరించారు జంతువులు మన జీవన భాగస్వాములని వాటి సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ ఈ జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ మదన్ మోహన్ పశు వైద్య అధికారి డాక్టర్ గడ్డం నరేష్ డాక్టర్ వాసు పావని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రామ కృష్ణ చంద్ర శేఖర్ ఎల్ ఎస్ ఏ రవీందర్ కార్యాలయ సహాయకులు రాజేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

ఆలయ వార్షికోత్సవం

◆ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం...

◆ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జనవరి 31 (వుదయం ప్రతినిధి):

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం (బ్రహ్మోత్సవాలు) సందర్భంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు ను ఆలయ కమిటీ పక్షాన శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

బెదిరింపు రాజకీయాలు చేసేది బీఆర్ఎస్

టిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించామని ఎమ్మెల్యే వాక్యాలు సరికావు...
తిరిగి సొంతగూటికి (కాంగ్రెస్) చేరిన అయిండ్ల గణేష్
పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జనవరి 31 (వుదయం ప్రతినిధి) :

కోరుట్ల పట్టణ ఎనిమిదో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిండ్ల గణేష్ శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో అయిండ్ల గణేష్ అనూష దంపతులు తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే కోరుట్ల పట్టణ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎన్నో ప్రలాభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరబోరన్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విలేకరులపై అనుచిత వాక్యాలు చేయడం సరికాదని తమ కార్యకర్తలు సైతం బిఆర్ఎస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడబోరన్నారు తాము ఏ పార్టీ నాయకులను బెదిరించలేమని ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పారి విజయాలు సాధించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామన్నారు అనంతరం అయిండ్ల గణేష్ మాట్లాడుతూ తనకు పార్టీ టికెట్ దక్కదని తనను మాయమాటలతో మభ్యపెట్టి బిఆర్ఎస్ పార్టీలో చేర్పించారని డిఆర్ఎస్ పార్టీలో ఉండడం తనకు ఇష్టం లేకపోవడంతో మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి ధర్మారం సర్పంచ్ దూడ రంజిత్ రెడ్డి నాయకులు సురేష్ గౌడ్ అశోక్ నెమూరి భూమయ్య ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భోగ శ్రావణి

కోరుట్ల జనవరి 31 (వుదయం ప్రతినిధి) :

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిరహిస్తున్నారు ఇట్టి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంచరీ విజయ్ కుమార్ పైడిమడుగు గ్రామ సర్పంచ్ బడుగు భూమేష్ వార్డ్ సభ్యులు నిరంజన్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రావు గంగారెడ్డి సత్య గౌడ్ భోగ నవీన్ దోమటి నారాయణ ప్రభాకర్ మనోజ్ గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

సర్వరోగ నివారణకు స్వర్ణప్రాశన

స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు
చిన్నపిల్లలకు అమృతంలా స్వర్గప్రాశన పని చేస్తుంది
పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్

కోరుట్ల జనవరి 31 (వుదయం ప్రతినిధి):

సర్వరోగ నివారణకి స్వర్ణ ప్రాశన ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్డు కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ దగ్గర కోరుట్ల ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటామని అట్టి స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు వినియోగిస్తున్నారు స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువత పెంచుతుంది రోగ నిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుంది శరీర కణజాలాలను పునరుజీవింపజేస్తుంది తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుంది ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 02 02 2026 సోమవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన వినియోగించుకోవడం వల్ల తరచుగా వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అవస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణ ప్రాశన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు కోరారు

స్వర్ణ ప్రాశన శిబిరం
(AYURVEDA IMMUNITY DROPS)
తేది: 02-02-2026 సోమవారం పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు
స్వర్ణప్రాశని చుక్కలను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ప్రభాకర్ MD (AYU) Gold Medal గారిచే వేయబడును.
స్వర్ణప్రాశన యొక్క ప్రయోజనాలు :
- మేధస్సు, జ్ఞాపకశక్తి & గ్రహించే శక్తిని మెరుగు పరుస్తుంది.
- శారీరక బలం & సత్తువను పెంచుతుంది.
- రోగ నిరోధక శక్తిని మరియు మొత్తం పెరుగుదలను పెంచుతుంది.
- శరీర కణజాలాలను పునరుజ్జీవింపజేస్తుంది.
- తరుచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది.
- వెచ్చదనం, జీర్ణక్రియ & ఆకలిని ప్రోత్సహిస్తుంది.
ప్రతినెల రూ॥ 100/- మాత్రమే
ఈ స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాలవరకు వేయవచ్చు.

గమనిక :
తరుచూ జలుబు, దగ్గు బారిన పడటం, జీర్ణక్రియ అవస్థలు, ఇమ్యూనిటీ తగ్గడం, ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోపోవడం, జ్ఞాపకశక్తి మందగించడం, మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలాగ పనిచేస్తుంది.
కావున ఇలాంటి వాక్సు తప్పక ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.
స్థలము :
దేవా ఆయుర్వేదిక్ అండ్ హెల్త్ కేర్ సెంటర్
కోరుట్ల మెడికల్ అండ్ ఆయుర్వేదిక్ స్టోర్స్
Opp: కొత్త బస్టాండ్ ఇన్‌గేట్, కోరుట్ల-505 326.
ముందస్తుగా Whatsapp ద్వారా పేరును నమోదు చేయించుకున్న వారికి మాత్రమే.
మా యొక్క ఫోన్ నెంబర్ :
8341259408 & 8341259409
One gold drop will change the life of your child.

ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం

...రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం...
అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి
రోడ్డు భద్రత అవగాహనపై హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ ప్రారంభించిన అదనపు ఎస్పీ

జగిత్యాల జనవరి 31 (వుదయం ప్రతినిధి) :

ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని ఆర్‌డీఓ చౌరస్తాలో పోలీస్ శాఖ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీ ని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ ఏ క్యాంపెనింగ్ ఫర్ సాఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణం సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని పేర్కొన్నారు వాహనాలను తక్కువ వేగంతో నడపడం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని సూచించారు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆర్డీఓ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీ నివాస్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ఎంవిఐ వెంకన్న ఏఎంవిఐ అభిలాష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు రెండున్నర కోట్ల ఎక్స్ గ్రేషియా

◆ ప్రభుత్వం వరమిచ్చినా... అధికారుల అలసత్వంతో జాప్యం...

జగిత్యాల జనవరి 31 (వుదయం ప్రతినిధి):



జగిత్యాల జిల్లాకు చెందిన 50 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలు 5 లక్షల రూపాయల చొప్పున గల్ఫ్ ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయానికి అర్హులని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి పలు దఫాలుగా నివేదికలు పంపారు పాస్ పోర్టు మరణ ధృవీకరణ పత్రం కుటుంబ సభ్యుల ధ్రువీకరణ బ్యాంక్ ఖాత వంటి పత్రాల సేకరణను మండల తహసీల్దార్ ల ద్వారా వేగంగా పూర్తి చేయించి దరఖాస్తుల పరిశీలనను సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను పలువురు అభినందిస్తున్నారు కోరుట్ల నియోజకవర్గంలో 19 ధర్మపురి నియోజకవర్గంలో 14 జగిత్యాల నియోజకవర్గంలో 7 వేములవాడ నియోజకవర్గంలో 6 చొప్పదండి నియోజకవర్గంలో 4 కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా మంజూరు అయ్యింది మొత్తం 50 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున 2.5 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి తెలిపారు అయితే నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర సచివాలయంలోని జీఏడి ఎన్నారై విభాగం అధికారుల అలసత్వం కారణంగా గల్ఫ్ మృతుల కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో డబ్బు జమ కావడం లేదని సమాచారం ఈ విషయంలో జిల్లాకు చెందిన మంత్రి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఇతర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు జోక్యం చేసుకుని వెంటనే నిధులు విడుదల చేయించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి

నియోజకవర్గాల వారీగా గల్ఫ్ మృతుల వివరాలు

కోరుట్ల నియోజకవర్గం 19 అందులో మారంపెల్లి సుధీర్ (బహరేన్ దేశం మెట్ పల్లి మండలం వేంపేట) కునింటి శ్యాం అలియాస్ మంగిలిపెల్లి శ్యాం సుందర్ (షార్జా యూఏఈ ఇబ్రహీంపట్నం వర్షకొండ) అబ్దుల్ చాంద్ పాషా (సౌదీ కోరుట్ల పట్టణ రవీంద్ర రోడ్) వడ్ల అలియాస్ మానాల అశోక్ (షార్జా యూఏఈ మల్లాపూర్) కాపెల్లి రమేష్ (సౌదీ) మెట్ పల్లి మండలం రేగుంట) గాజర్ల శ్రీనివాస్ (దుబాయి యూఏఈ కోరుట్ల మండలం అయిలాపూర్) పోగుల నరేష్ (బహరేన్ మల్లాపూర్) మహ్మద్ అబ్దుల్ జావీద్ (రియాద్ సౌదీ కోరుట్ల పట్టణ బిలాల్ పుర) సాదుల అశోక్ (రియాద్ సౌదీ ఇబ్రహీంపట్నం మండలం దబ్బా) కర్నె గణేష్ (రియాద్ సౌదీ మల్లాపూర్ మండలం రేగుంట) ఖాజా మొహినుద్దీన్ (మదీనా సౌదీ కోరుట్ల పట్టణ గంగంపేట) రెబ్బతి కొండయ్య (సౌదీ మల్లాపూర్ మండలం చిట్టాపూర్) బొల్లోజి కిషన్ (ఓమాన్ కోరుట్ల పట్టణ రథాల పంపు) మాటేరి కిషన్ (దుబాయి యూఏఈ మెట్ పల్లి మండలం రాజేశ్వర్ రావు పేట) షేఖ్ హైదర్ (అబుదాబి యూఏఈ ఇబ్రహీంపట్నం మండలం వర్షాకొండ) మహ్మద్ వసీం (సౌదీ మెట్ పల్లి పట్టణ గాజుల పేట) లకావత్ రమేష్ (షార్జ యూఏఈ మల్లాపూర్ మండలం వాల్గొండ) బత్తిని రమేష్ (బహరేన్ కోరుట్ల మండలం యూసుఫ్ నగర్) షేఖ్ అహ్మద్ (సౌదీ కోరుట్ల మండలం నయీమ్ నగర్) అలాగే ధర్మపురి నియోజకవర్గం 14 మందికి గాను మిట్ట రాజయ్య (షార్జా యూఏఈ బుగ్గారం మండలం గంగాపూర్) సల్లూరి రాజేశం (బహరేన్ ధర్మపురి మండలం తీగల ధర్మారం) కటుకం సిద్ధార్థ (దుబాయి యూఏఈ ధర్మపురి) కొప్పుల సంజీవ్ (దుబాయి యూఏఈ గొల్లపల్లి మండలం వెనుగుమట్ల) స్వర్గం శ్రీనివాస్ (దుబాయి యూఏఈ ధర్మపురి మండలం దమ్మన్నపేట) బూట్ల రాజేందర్ (సౌదీ ఎండపల్లి మండలం కొత్తపేట) సాంబారి స్వామి (దుబాయి యూఏఈ గొల్లపల్లి మండలం బొంకూర్) కలమడుగు కొమురయ్య (సౌదీ ధర్మపురి మండలం చిన్నాపూర్) కొమురెల్లి నరేష్ (సౌదీ ధర్మపురి బోయవాడ) ఎనుగందుల కిష్టయ్య (ఖతార్ ఎండపల్లి కొండాపూర్) ఎర్రం రాజ్ కుమార్ (దుబాయి యూఏఈ ధర్మపురి బూరుగుపల్లి) బేతు ప్రసాద్ (మస్కట్ ఓమాన్ ధర్మపురి మండలం దొంతాపూర్) లింగంపెల్లి రమేష్ (ఇరాక్ పెగడపల్లి) గుర్రం సురేష్ (ఇరాక్ ధర్మపురి మండలం నేరెళ్ల) జగిత్యాల నియోజకవర్గం 7 గురికి గాను నీలి తిరుపతి (దుబాయి యూఏఈ జగిత్యాల పట్టణ శంఖుల పల్లి) మహ్మద్ ముఖ్తార్ మొహియుద్దీన్ (దుబాయి యూఏఈ జగిత్యాల పట్టణ సుతారిపేట) దాసరి రమేష్ (దుబాయి యూఏఈ రాయికల్ మండలం అల్లీపూర్) అనుమాండ్ల రాజేశం (దుబాయి యూఏఈ సారంగాపూర్ మండలం పెంబట్ల) బోగ మనోహర్ (జుబేల్ సౌదీ జగిత్యాల పట్టణ క్రిష్ణానగర్) సుతారి అలియాస్ తోట ధర్మయ్య (సౌదీ రాయికల్) అనుమల్ల కళ్యాణ్ (సౌదీ) జగిత్యాల పట్టణ టాకా వీధి వేములవాడ నియోజకవర్గం 6 గురికి గాను చేర్ గంగారాం (షార్జా యూఏఈ మేడిపల్లి మండలం దమ్మన్నపేట) గడ్డం నర్సారెడ్డి (సౌదీ మేడిపల్లి మండలం తొంబరావుపేట) గుంట హనుమంతు (సౌదీ కథలాపూర్ మండలం పోసానిపేట) సంగెం వినోద్ (సౌదీ కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట) సంగ మల్లయ్య (సౌదీ కథలాపూర్ మండలం తక్కళ్లపల్లి) చెక్కపెల్లి గంగాధర్ (దుబాయి యూఏఈ భీమారం) చొప్పదండి నియోజకవర్గం 4 గురికి గాను ఆకునూరి నర్సయ్య (ఓమాన్ కోడిమ్యాల మండలం నాచుపల్లి) పంజాల వాసు గౌడ్ అలియాస్ శ్రీనివాస్ (దుబాయి యూఏఈ మల్యాల మండలం ముత్యంపేట) బోగ గంగసాయి (దుబాయి యూఏఈ మల్యాల) బూస అంజయ్య (యూఏఈ మల్యాల మండలం ముత్యంపేట).

పార్టీ నిర్ణయం మేరకు అందరూ నడుచుకోవాలి

◆ పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నం చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదు...

◆ కొత్త పాత అనే తేడా లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి...

◆ జగిత్యాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి...

◆ టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్

జగిత్యాల జనవరి 31 (వుదయం ప్రతినిధి) :

పార్టీ నిర్ణయాల మేరకే అందరూ నడుచుకోవాలని పార్టీ లైన్ తప్పితే ఎంతటి సీనియర్ అయినా పార్టీ ఉపేక్షించదని టీపీసీసీ ఉపాధ్యక్షులు శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ అన్నారు జగిత్యాల లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మధ్య ఏర్పడ్డ అంతర్గత విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆద్వర్యంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందేనని సూచించారు పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు పార్టీ కష్ట కాలంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా నేను పోటీ చేశానని ఆ రోజే నేను బలి పశువును అవుతానని తెలిసి కూడా పోటీలో ఉన్నానన్నారు పార్టీ కోసం బలి కావడం కూడా నేను అదృష్టంగానే భావించానని ఆ రోజు పార్టీ పక్షాన నిలబడి కొట్లాటడం వల్లే నన్ను ఎమ్మెల్సీ పదవి వరించిందన్నారు పార్టీలో అందరికీ ఒకేసారి అవకాశాలు రాకపోవచ్చని అంతమాత